రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 5: కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో సోమవారం కూరగాయల ధరలు (కేజీ–రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జి మిర్చి 35, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజి 10, ఫ్రెంచ్ బీన్స్ 105, క్యారెట్ 21, కాలీఫ్లవర్ 23, దొండ 18, చిక్కుడు 45, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 19, క్యాప్సికం 47, ఆలుగడ్డ 25, కీరా 23, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 18, కందగడ్డ 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 18, చింతకాయ , మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 35, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 26, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు(12) 60 నుంచి 70, మునగకాయ(1) 5 నుంచి 6, పచ్చి బఠాని, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

పాఠశాల భవన యజమానిపై కేసు నమోదు

జీడిమెట్ల, మే 5: పాఠశాలలో ఫర్నిచర్, సీసీ కెమెరాలను ధ్వంసం చేయించిన పాఠశాల భవన యజమానిపై జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. కుత్బుల్లాపూర్ గ్రామంలోని డీప్ రూట్స్ పాఠశాల బిల్డింగ్‌ను 15 యేళ్లు పాఠశాల యాజమాన్యం అగ్రిమెంట్ తీసుకున్నారు. నాలుగేళ్లు కూడా పూర్తికాక ముందే అర్ధాంతరంగా పాఠశాలను కాళీ చేయాలని, ఒత్తిడి తెస్తూ వేసవి సెలవులు అదునుగా చూసి ఆదివారం అర్ధరాత్రి స్కూల్‌లోని ఫర్నీచర్‌ను, సీసీ కెమెరాలను భవన యజమాని వెంకట్‌రెడ్డి ధ్వంసం చేయించారు. గతంలో తన పై తానే కిరాయి మనుషులను పెట్టి దాడి చేయించుకుని పెట్ బషీరాబాద్ పోలీసులను సైతం తప్పుదోవ పట్టించారన్నారు. పాఠశాల యాజమాన్యం జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి పాఠశాల భవనంలో అక్రమంగా చొరబడి ధ్వంసం చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు పోలీసులు భవన యజమాని వెంకట్‌రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విజయవంతంగా ఎప్ సెట్ పరీక్ష

దుండిగల్, మే 2: దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్ రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో ఎప్ సెట్ ప్రవేశ పరీక్షలు విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. జేఎన్టీయూహెచ్ మార్గనిదేశనంలో ఇంజనీరింగ్ విభాగంలో సుమారు 15 వేయిమంది విద్యార్థులు ప్రవేశపరీక్షకు హాజరైయ్యారు. అగ్రికల్చర్ మరియు ఫార్మసీ విభాగంలో సుమారు 5000 మంది విద్యార్థులు హాజరయ్యారని అన్నారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీతో పాటు గతంలో నీట్ ప్రవేశ పరీక్ష, జేఈఈఈ, ఐఐటీ, లా సెట్, ఈ సెట్ తదితర పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న క్షత్రియ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు

కుత్బుల్లాపూర్, మే 5: గత నెలలో జీడిమెట్ల గ్రామానికి చెందిన వేగేశన ప్రేమావతి(59)కి మెదడులో రక్తం గడ్డ కట్టడంతో నగరంలో ప్రైవేట్ ఆసుపత్రిలో మెదడుకు సర్జరీ నిర్వహించారు. అనంతరం మూడు నెలల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. పేద కుటుంబం మూడు నెలలు ఇల్లు గడవటం కష్టం కావడంతో స్థానికులు క్షత్రియ కల్చరల్ అసోసియేషన్ సభ్యులకు సమాచారం అందించగా విషయం తెలుసుకుని బాధితురాలి నివాసానికి వెళ్లి రూ. 15వేల చెక్కు అందజేసి భరోసా ఇచ్చారు. సీఎం రిలీఫ్ ఫండ్ కూడా ఇప్పిస్తానని బాధిత కుటుంబానికి క్షత్రియ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు పొత్తూరి శివాజీ రాజు హామీ ఇచ్చారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

జగద్గిరిగుట్ట, మే 5: గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 3న జగద్గి రిగుట్ట వెం కటేశ్వర ఆలయ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి (45) అపస్మారక స్థితిలో కనిపించాడు. స్థానికు లు ఆలయ సిబ్బంది పోలీసులకు సమాచా రం ఇవ్వగా 108 సాయంతో గాంధీకి తరలించారు. ఆపై చికిత్స పొందుతూ అదేరోజు మృతి చెందాడు. అతని వివరాల గురించి ఆరా తీయగా ఎలాంటి సమాచారం లభించలేదు. దీంతో పోలీసులు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఎవరైనా ఉంటే జగద్గిరిగుట్ట పోలీసులను సంప్రదించాలని కోరారు.

ఆ భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయి: తహసీల్దార్

మియాపూర్, మే 5: శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపనపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 127 నుంచి 173 , 263 నుంచి 286 వరకు ఉన్న భూమిని 2005 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ప్రోహిబిటేడ్ లిస్టులో నమోదు చేసిందని షేర్ లింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డి పేర్కొన్నారు. ఐటీ పార్క్ స్థాపన నిమిత్తము అప్పటి ప్రభుత్వమే భూ సేకరణ చట్టం కింద ఆయా జీవోలతో నిషేధిత లిస్టులో పెట్టిందన్నారు .కొన్ని పత్రికలలో సదరు సర్వేనెంబర్లలోని భూమిని తాజాగా ప్రోహిబిటెడ్ లిస్టులో నమోదు చేసినట్లుగా తప్పుడు వార్త కథనాలను పరిచరించాయని అవి పూర్తిగా అవాస్తవమని తహసిల్దార్ వెంకారెడ్డి స్పష్టం చేశారు. నాటి ఆదేశాలను అనుసరించి ఆ సర్వే నెంబర్లలోని భూమిని ప్రొహిబిషన్ లిస్టులో కొనసాగించేలా మాత్రమే తాము ఉన్నత అధికారులకు నివేదిక అందజేశామని ఆయన పేర్కొన్నారు.

వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

బీఆర్ఎస్ పార్టీ వీప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ఓక్షిత హిల్ వ్యూ కాలనీలో అధికారులతో కలిసి పర్యటిస్తున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

దుండిగల్, మే 5: ఓక్షిత హిల్ వ్యూ కాలనీలో నెలకొన్న వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని బీఆర్ఎస్ పార్టీ వీప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ ఓక్షిత హిల్ వ్యూ కాలనీలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సోమవారం అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొని ఉన్న భూగర్భ డ్రైనేజీ, వరదనీటి సమస్యను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీ ప్రధాన సమస్యలైన భూగర్భ డ్రైనేజీ, వరద నీటి సమస్యకు యుద్ధ ప్రాతిపదికన నివారణ పనులు పూర్తిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శాశ్వతంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్.ఈ.చెన్నారెడ్డి, ఈఈ కిష్టప్ప, వాటర్ వర్క్స్ అధికారులతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఓక్షిత హిల్ వ్యూ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీ వాసులు

భరత్‌నగర్‌లో సమస్యలు పరిష్కరిస్తా

బాలానగర్, మే 5 : భరత్ నగర్ కాలనీ , ఎస్పీ నగర్ కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం ఎస్పీ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్నాయని తాగునీటి సరఫరాలో, ప్రెషర్ రావడంలేదని ఆయనకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయా సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి త్వరలో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్పీ నగర్ కాలనీ అధ్యక్షుడు కార్తీక్ ప్రధాన కార్యదర్శి వినోద, జ్యోతి గౌడ్, రాములు గుప్తా, సంతోష్, కృష్ణారెడ్డి, రాజేష్, శ్రీను, ప్రభు, ప్రవీణ్, నవీన్ పాల్గొన్నారు.

మతి స్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

బాలానగర్, మే 5 : మానసిక పరిస్థితి సరిగ్గా లేని ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన బాలనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ నరసింహారాజు తెలిపిన కథనం ప్రకారం... బాలానగర్ దామోదరం సంజీవయ్య కాలనీ (హరిజన బస్తీ) లో నివాసముండే కే లక్ష్మణ్ (38) లేబర్ గా పని చేస్తుంటాడు. ఈనెల 1వ తేదీన ఉదయం 10 గంటలకు సినిమాకు వెళ్లి వస్తానని చెప్పి బయటికి వెళ్లిన లక్ష్మణ్ తిరిగి ఇంటికి రాలేదు. ఆయన ఆచూకీ కోసం పరిసర ప్రాంతాలు బంధువులు స్నేహితులు వద్ద గాలించిన ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలో అతని కుటుంబ సభ్యుడు బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. లక్ష్మణ్ ఎత్తు 5.2 అడుగులు, గుండ్రని ముఖం, తెలుగు, హిందీ, మరాఠి భాషలు మాట్లాడగలడు. ఎవరికైనా ఎక్కడైనా కనిపిస్తే బాలానగర్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

రోబోటిక్స్‌తో ఉజ్వల భవిష్యత్తు

వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి

జేఎన్‌టీహెచ్‌లో జరిగిన సదస్సులో వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్‌రెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 5: రోబోటిక్స్ తో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జేఎన్‌టీహెచ్ వైస్ ఛాన్సలర్ టీ కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం జేఎన్‌టీహెచ్ ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్, జేఎన్‌టీహెచ్ టెక్నాలజీ బీజినెస్ ఇంక్యుబేటర్ (జేటీబీఐ) సంయుక్త ఆధ్వర్యంలో రోబోటిక్స్ డిజైన్ ఫ్యాబ్రికేషన్, అండ్ కంట్రోల్ ఆఫ్ రోబోటిక్ ఆర్మ్ అన్న అంశంపై సమ్మర్ ఇంటర్నెట్ షిప్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వీసీ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రోబోటిక్స్ లోని సిద్ధాంత జ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా అనుభవించడంపై అవగాహన పెంచుకోవాలని, 3 డి మోడలింగ్, 3డీ ప్రింటింగ్ ద్వారా ఫ్యాబ్రికేషన్ కంట్రోలర్ సిస్టమ్స్, ఆండ్రాయిడ్ యాప్ డెవలప్మెంట్, పైతాన్ ఆదరిత జీయూఐ వరకు మొత్తం ప్రాజెక్టు ప్రయాణాన్ని వివరించారు. స్వయం ఆధారిత అభివృద్ధి అండ్ సర్క్యులర్ ఎకనామి వంటి అంశాలను గుర్తు చేస్తూ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా ఈ తరహా ఇంటర్నెట్ షిప్ అవకాశాలు లభించేలా అన్ని అనుబంధ స్వయం పాలిత కళాశాలలో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ జీవీ నరసింహారెడ్డి, ఐఈఈఈ ఆర్ఏఎస్ హైదరాబాద్ సెక్షన్ చైర్మన్ సుదర్శన్ జయబాలన్ నాయుడు, స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ అనిత శీలా, జేటీబీఐ డైరెక్టర్ ఎం.ఆశ రాణి, ఈసిఈ విభాగాధిపతి టీ.మాధవి కుమారి, పలు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జా

చర్యలు తీసుకుంటాం : తహసీల్దార్

ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న గదులు

దుండిగల్,మే 5: గండి మైసమ్మ–దుండిగల్ మండల పరిధిలోని ప్రభుత్వ భూముల రక్షణ నానాటికి దిగజారుతోంది. ఎక్కడ ప్రభుత్వ భూమి కనిపిస్తే... అక్కడ అక్రమార్కులు పాగా వేస్తున్నారు. రాత్రికి రాత్రి నిర్మాణాలు పూర్తి చేసి అధికారులకు సవాలు విసురుతున్నారు. అయితే అధికారుల సహకారంతోనే ప్రభుత్వ భూములు అన్ని మాయమవుతున్నాయని స్థానికుల పేర్కొంటున్నారు.

వివరాల్లోకి వెళితే... గండి మైసమ్మ–దుండిగల్ మండలం, డి.పోచంపల్లిలోని, సర్వేనెంబర్ 157 ప్రభుత్వ భూమిలో గత రెండు రోజులుగా కొం దరు వ్యక్తులు ప్రభుత్వ స్థలాల ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. రెవెన్యూ కార్యాలయం వెనకాలే ఇదంతా జరుగుతున్న అధికారుల దృష్టికి రాకపోవడమేమిటి అని విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ గజం స్థలం రూ .50వేల పైచిలుకు మాటే పలుకుతుందని, ఈ క్రమంలో కొందరు వ్యక్తులు ముఠాగా తయారై భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు చూస్తూ ఎందుకు కోరుకుంటున్నారని పేర్కొంటున్నారు.

చర్యలు తీసుకుంటాం :తహసీల్దార్...

గండి మైసమ్మ – దుండిగల్ మం డలం తహసిల్దార్ మతిన్‌ను వివరణ కోరగా... సర్వేనెంబర్ 157లో నీ ప్రభుత్వ భూములను ఆక్రమించి గదు లు నిర్మిస్తున్నట్లు తన దృష్టికి రాలేదన్నారు. అక్రమాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

శ్రీశ్రీనగర్‌లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తా

కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

శ్రీశ్రీనగర్, రాజీవ్ గాంధీ నగర్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, మే 5 : శ్రీశ్రీనగర్ రాజీవ్ గాంధీనగర్‌లలో తాగనీటి సరఫరాలో అంతరాయాన్ని నివారించాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని శ్రీశ్రీనగర్, రాజీవ్ గాంధీనగర్‌లలో జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కావలసిన తాగునీరు సరఫరా చేయడం లేదని స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని జలమండలి అధికారులు తాగునీటి సరఫరా చేయాలని సూచించారు. తాగునీటిలో అంతరాయం కల్పిస్తే క్షమించేది లేదని జలమండలి అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో అబ్దుల్ అజీజ్, నరేష్, మందడి సుధాకర్ రెడ్డి, సోఫీ, శేఖర్, కృష్ణ, దుర్గేష్, షాహిదాబేగం తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

కూకట్‌పల్లి జోన్ ఆఫీస్ ప్రజావాణిలో జెడ్సీ అపూర్వ చౌహాన్

కేపీహెచ్‌బీ కాలనీ, మే 5: కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 13 ఫిర్యాదులు వచ్చినట్లు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తెలిపారు. సోమవారం ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి 9, ఇంజనీరింగ్ విభాగానికి రెండు, ఉద్యానవనం విభాగానికి ఒకటి, ఎలక్ట్రికల్ విభాగానికి ఒక ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదుa లను క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే మూసాపేట్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 6 ఫిర్యాదుల రాగా, ఇంజనీరింగ్ విభాగానికి 3, టౌన్ ప్లానింగ్ విభాగానికి 3 ఫిర్యాదులు వచ్చినట్లు డీసీ వంశీకృష్ణ తెలిపారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో నిర్వహించిన ప్రజావాణికి 3 ఫిర్యాదులు రాగా... ఈ ఫిర్యాదులన్ని టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందినవని డీసీ గంగాధర్ తెలిపారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

మియాపూర్, మే 5: చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఉప కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ నాగిరెడ్డి

అధికారులతో చందానగర్ సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ నాగిరెడ్డి

ఆయా శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏసీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన వినతులపై క్షేత్రస్థాయిలో తగు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసి భవనాలను కూల్చివేస్తామని స్పష్టం చేశారు.

పెండ్లికి తప్పకుండా రావాలి : కార్పొరేటర్



రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు వివాహ ఆహ్వాన పత్రికను అందిస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

కేపీహెచ్‌బీ కాలనీ, మే 5: రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావు తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 23న శంషాబాద్‌లోని ఫోర్ట్ గ్రాండ్ లో జరిగే తన కుమారుడి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.

సుందరీకరణ పనుల వేగం పెంచాలి

పార్కు సుందరీకరణ పనులపై అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ రోజాదేవి, చిత్రంలో మాజీ కార్పొరేటర్ రంగారావు

మియాపూర్, మే 5: వివేకానందనగర్ డివిజన్‌లోని పటేల్ కుంట పార్క్‌లో జరుగుతున్న సుందరి కరణ మరమ్మతులో భాగంగా వాటర్ పౌండ్, వాకింగ్ ట్రాక్, యోగా షెడ్, సీసీ కెమెరాల ఏర్పాటు పనులను హెచ్ఎండీఏ డీఈ రామారావుతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వాటర్ పౌండ్ , వాకింగ్ ట్రాక్ పనులను వర్షాకాలం రాకముందే వీలైనంత తొందరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఏయి నైనాశ్రీ, ఆర్కిటెక్చర్ శ్రీలేఖ, పటేల్ కుంట పార్క్ సభ్యులు చెన్నారావు, రవీందర్రావు, జగదీష్ గౌడ్ పాల్గొన్నారు.

ర్యాంపులో ఇరుక్కున్న జీహెచ్ఎంసీ సిబ్బంది కాలు

కాంట్రాక్టర్ అవగాహన లోపం... అధికారుల నిర్లక్ష్యం

గేటు ర్యాంపులో ఇరుక్కున సిబ్బంది కాలును బయటకు తీసేందుకు ప్రయత్నాలు చేస్తున్న తోటి సిబ్బంది

కుత్బుల్లాపూర్, మే 5: కుత్బుల్లాపూర్ సర్కి ల్ ప్రధాన గేటు వెహికల్స్ వెళ్లడానికి ఇటీవల మరమ్మతులు చేసి కొత్తగా ఊచలతో ర్యాంప్ ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ సిబ్బంది తిరుపతిర్యాంపు పై నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో కాలు ఒక్కసారిగా స్కిడ్ అయి అందులో ఇరుక్కుపోయింది. ఊచల్లో తిరుపతి కాలు ఇరకటంతో గంటసేపు కాలు అందులో ఉండిపోయింది. జీహెచ్ఎంసీ సిబ్బంది అప్రమత్తమై కట్టర్ సహాయంతో శ్రమించి అతన్ని కాలును సురక్షితంగా బయటకు తీశారు. కాగా నూతనంగా నిర్మించిన గేటు ప్రధాన ద్వారం కాంట్రాక్టర్ అవగాహన లోపం..అధికారుల నిర్లక్ష్యంతో పనులు సాగడంతో కార్యాలయానికి వచ్చిపోయో ప్రజలు పండిపడుతున్నారు.

దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



సాబేర్ అలీకి వినతి పత్రం అందజేస్తున్న ఏసు రత్నం తదితరులు

దుండిగల్, మే 5: ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మున్సిపల్ విభాగంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఏసురత్నం పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఆయన పలువురు నాయకులతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలీకి కు సమ్మె నోటీస్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వం లోని ఎన్‌డీఏ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను , కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను అమలు చేస్తున్నదని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే కార్మిక, కర్షక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకుగాను ఈ నెల 20వ తేదీన జరగబోయే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

పీహెచ్‌డీల అడ్మిషన్ల ప్రక్రియను సులభతరం చేయాలి

బాలునాయక్ వినతిపత్రం అందిస్తున్న విద్యార్థి సంఘం నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 5: దళిత గిరిజన బలహీన వర్గాల విద్యార్థులు పీహెచ్‌డీలు చేసేలా అడ్మిషన్ల ప్రక్రియను సులభతరం చేయాలని జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్ బాలు నాయక్‌కు జేఎన్టీయూహెచ్ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ విద్యార్థి సంఘం నేతలు వినతి పత్రం అందించారు. యూనివర్సిటీ ఉన్నతాధికారులు పీహెచ్‌డీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, నోటిఫికేషన్ల నియమ నిబంధనలను సరలించాలని కోరారు. ప్రస్తుత ఉన్న నిబంధనలతో మెకానికల్, సివిల్, ఈఈఈ విభాగాలలో పీహెచ్‌డీ సీట్లు భర్తీ కావడం లేదని, కటాఫ్ మార్కులు తగ్గించాలని, 1:3 నిష్పత్తిలో ఇంటర్వ్యూకి పిలవాలని కోరారు. దీనివల్ల వెనుకబడిన విద్యార్థులకు అవకాశం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో దిలీప్, పూల అరవింద్ కుమార్ తదితరులు ఉన్నారు.

కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల కార్యాలయంలో..

కుత్బుల్లాపూర్, మే 5: కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఉప కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డిలు స్వీకరించారు. ఈ సందర్భంగా 9 ఫిర్యా దులు రాగా సంబంధిత శాఖల అధికారులతో చర్చించి త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.